ఎంఏ(ఇంగ్లీషు)లో దరఖాస్తుకు గడువు పొడిగింపు

హైదరాబాద్, నవంబర్ 12 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): తార్నాకలోని ఆంగ్లం విదేశీ భాషల యూనివర్సిటీ (ఇఫ్లూ)లో దూరవిద్యా విధానంలో అందిస్తోన్న ఎంఏ(ఇంగ్లీషు) ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించారు. ఈ నెల 30లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వర్సిటీ ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ జి.నాగమల్లిక ఒక ప్రకటనలో తెలిపారు.

'షూర్ సక్సెస్ ఏబీఈ అండ్ జేసీజే'

పుస్తకావిష్కరణ రేపు

హైదరాబాద్, నవంబర్ 11 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): డీవీ రావు అడ్వకేట్స్ ఆధ్వర్యంలో సోమవారం 'షూర్ సక్సెస్ ఏబీఈ అండ్ జేసీజే' ఏబీఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పుస్తకానికి మాట జస్టిస్ సుభాషణ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి ముందుమాటలను రాశారని డీవీ రావు అన్నారు. ఈ పుస్తకాన్ని అబ్దుల్‌కాలమ్‌కు అంకితమిస్తున్నట్టు తెలిపారు.

సిటీ డైరీ

- **హైదరాబాద్ చిల్డ్రన్స్ థియేటర్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం**
  మాదాపూర్: శిల్పకళావేదికలో సా. 6 కు
  ముఖ్య అతిథిగా మంత్రి డీకే అరుణ హాజరవుతారు.
- **కార్టూనిస్ట్ టీవీ స్వర్ణోత్సవ సభ**
  సోమాజిగూడ: ప్రెస్‌క్లబ్‌లో సా. 5.30 కు

- **బాలల దినోత్సవం-2011**
  సైఫాబాద్: రవీంద్రభారతిలో, ఆంధ్రప్రదేశ్ బాలసంఘం ఆధ్వర్యంలో మ. 1.30 కు
- **అంతర్జాతీయ చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్**
  బంజారాహిల్స్: శ్రీనగర్ కాలనీ, హోటల్ కెన్స్‌లో మ. 3 కు
- **ఎ.ఆర్.జయంతి సభ**
  సైఫాబాద్: రవీంద్రభారతి సమావేశ మందిరంలో సా. 6 కు

- **డయబెటిక్ ఉచిత శిబిరం**
  శ్రీనగర్ కాలనీ: కేర్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌లో ఉ. 7 నుంచి 12 వరకు
- **'గీత్ గాతా చల్' సంగీత, హాస్య కార్యక్రమం**
  కింగ్ కోఠి: భారతీయ విద్యాభవన్‌లో సా. 6.30 కు
- **బాలల దినోత్సవం సందర్భంగా పోటీలు**
  మాదాపూర్: ఇనార్బిట్ మాల్‌లో మ. 12 నుంచి సా. 6 వరకు, ఫోన్:44882031 (నవంబర్ 13 నుంచి 15 వరకు)
- **బుక్ ఫెయిర్**
  బంజారాహిల్స్: రోడ్ నెం. 8, సప్తపర్నిలో ఉ.11 కు (నవంబర్ 14 వరకు)
- **'మాయాబజార్' నాటక ప్రదర్శన**
  పబ్లిక్‌గార్డెన్స్: తెలుగు లలితకళా తోరణ ప్రాంగణంలో సా. 6 కు
- **శ్రీవారి కల్యాణోత్సవం, అన్నమాచార్య సంకీర్తనలు**
  హిమాయత్‌నగర్: బాలాజీ భవనం, వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణం ఉ.10 కి, రుసుము 400/-, అన్నమాచార్య సంకీర్తనలు సా. 6.30 నుంచి
- **మరింగంటి శ్రీరంగాచార్య స్మారక పురస్కారం, 'కృతిశీ' పుస్తకావిష్కరణ**
  తిలక్‌రోడ్: దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సా. 6 కు
- **'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెటల్స్' సదస్సు, అవార్డుల ప్రదానోత్సవం**
  లియోనియ ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఎగ్జిబిషన్స్ అండ్ కన్వెన్షన్స్‌లో మ.2.30 కు
- **'యెమ్ లాల్ రంగ్' ఫొటో ఎగ్జిబిషన్**
  ట్యాంక్‌బండ్: మారియట్ హోటల్, మ్యూస్ ఆర్ట్ గ్యాలరీలో సా. 6 కు (నవంబర్ 22 వరకు)
- **కిన్నెర ఆధ్యాత్మిక సాంస్కృతికోత్సవాలు**
  చిక్కడపల్లి: త్యాగరాయ గానసభలో అష్టకాల నరసింహ రామశర్మ చే 'స్మరణం-ఏకాగ్ర ధ్యానం', డాక్టర్ శోభానాయుడు, శిష్యబృందం చే 'నవరస నటభామిని' కూచిపూడి నృత్యరూపకం సా. 6 నుంచి
  (ఉత్సవాలు - నవంబర్ 6 నుంచి 23 వరకు)
- **పెయింటింగ్ ఎగ్జిబిషన్**
  బంజారాహిల్స్: రోడ్ నెం. 10, కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో ఉ. 11 నుంచి సా. 7 (నవంబర్ 13 వరకు)
- **'విహంగ్' పక్షుల ఫొటో ఎగ్జిబిషన్**
  బంజారాహిల్స్: రోడ్ నెం 12, ఐకాన్ ఆర్ట్ గ్యాలరీలో ఉ. 11 నుంచి సా. 7 (నవంబర్ 15 వరకు)

ఘనంగా శ్రీకృష్ణ స్వరరాగ స్రవంతి

వార్షికోత్సవాలు

అచ్చిబాబును సత్కరిస్తున్న కేఎస్ నాగేశ్వరరావు, చిత్రంలో పీఎల్ఎన్ చారియర్ తదితరులు

రవీంద్రభారతి, నవంబర్ 12 (ఆన్‌లైన్): తెలుగు, హిందీ పాటలతో పలువురు గాయనీ గాయకులు ప్రేక్షకుల్ని అలరించారు. రవీంద్రభారతిలో శనివారం రాత్రి శ్రీకృష్ణ స్వరరాగ స్రవంతి 5వ వార్షికోత్సవం సందర్భంగా 'చాహెంగె హమ్ తుమ్‌హే సాంజ్ సవేరే' పేరిట ప్రముఖ సినీ సంగీత గాయకులకు స్వర నీరాజనం సమర్పించారు. ముఖేష్, మహ్మద్ రఫీ, ఘంటసాల, జగ్జీత్ సింగ్ తదితర గాయకుల పాటల్ని ఆలపించి స్వరనివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సినీ దర్శకులు కె.ఎస్.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులతో పాటు నిర్వాహకుల్ని అభినందించారు. ప్రముఖ క్లారినెట్ వాద్య కళాకారుడు అచ్చిబాబును ఘనంగా సత్కరించారు. సంగీత దర్శకులు వి.ఎల్.ఎన్.చారియర్ అతిథిగా పాల్గొని అభినందనలు తెలియజేశారు.

నేటి నుంచి

షిర్డీకి గరుడ ప్లస్ బస్సు

హైదరాబాద్, నవంబర్ 12 (ఆన్‌లైన్-సిటీబ్యూరో): రాజధాని నుంచి శిరిడీ వెళ్లే భక్తుల కోసం ఏపీఎస్‌ఆర్టీసీ ఆదివారం నుంచి కొత్తగా కొనుగోలు చేసిన గరుడ ప్లస్ (మల్టీ యాక్సిల్) బస్సును ప్రవేశపెడుతుంది. ఇప్పటికే ఈ రూట్‌లో సాధారణ గరుడ బస్సు నడుస్తుంది. ఆదివారంనుంచి అదనంగా కొత్త బస్సును ప్రవేశపెడుతున్నట్టు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ వినోద్ కుమార్ తెలిపారు. సాయంత్రం 7 గంటలకు మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుంచి బయలుదేరే ఈ బస్సు సోమవారం ఉదయం 7 గంటల వరకు షిర్డీ చేరుకుంటుందని తెలిపారు. అత్యంత ఆధునిక వసతులకు లగ్జరీగా ప్రయాణించేందుకు అనువుగా తీర్చి దిద్దిన ఈ బస్సులో పెద్దలకు రూ. 945, పిల్లలకు(12 ఏళ్ల లోపు వారికి) రూ. 713లు చార్జీలు ఖరారు చేసినట్టు వివరించారు. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్లలో కానీ, ఏటీబీ కేంద్రాల్లో కానీ భక్తులు షిర్డీ వెళ్లి రావడానికి సీట్లను ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చని సూచించారు.

'ఎనర్జీ అండ్ కార్బన్ ఆడిట్'పై శిక్షణ

హైదరాబాద్, నవంబర్ 11 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): ఇండియన్ యూత్ క్లైమేట్ నెట్‌వర్క్, యూఎన్ కాన్సులేట్ జనరల్ సంయుక్తంగా 'ఎనర్జీ అండ్ కార్బన్ ఆడిట్'పై యువకులకు శిక్షణనివ్వనుంది. 18-35ఏళ్లలోపు వయసు కలిగిన ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, ఉద్యోగస్తులు, వృత్తినిపుణులు, విద్యార్థులు శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని, వీరిలో 25మంది అభ్యర్థులను ఎంపిక చేసి, శిక్షణ నిస్తామని సంస్థ తెలిపింది. విద్యుత్, జలవనరులు, వ్యర్థపదార్థాలు, రవాణాకు అవసరమైన పెట్రోల్, డీజిల్, సహజవాయువులను ఎలా వాడుకోవాలో నిర్దేశిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులు ఈనెల 15 లోగా పంపించాలని, దరఖాస్తులను www.hyderabad.iycn.in వెబ్‌సైట్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆకట్టుకున్న బాలోత్సవం

బాలతేజ పురస్కారాలను ప్రదానం చేస్తున్న పీవీ రంగారావు తదితరులు

చిక్కడపల్లి, నవంబర్ 12(ఆన్‌లైన్): జీకే ఈవెంట్స్, త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో శనివారంరాత్రి నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమం ఆకట్టుకుంది. బాలలు ఫ్యాన్సీడ్రెస్, పాటల పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ పీవీ రంగారావు, విజేతలకు బాలతేజ పురస్కారాలను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ బాలల్లో దాగిఉన్న ప్రతిభను పోటీలు వెలికి తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, నూతన టీవీ నటి జాను, ఈడ్పుగంటి పద్మజారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎన్ కార్యక్రమాలు

ABN

ఉదయం

06.00	ఏబీఎన్ ఫస్ట్ బులెటిన్
06.30	దివ్య డైమండ్స్ ప్రకటన
07.00	ఏపీ టుడే
08.30	లాఫింగ్ గ్యాస్
09.00	ఏబీఎన్ న్యూస్
09.30	టీవీ 24 ప్రకటన
10.00	ఏబీఎన్ న్యూస్
10.30	ఈ వారం
11.00	ఓపెన్ హార్ట్ వన్‌మోర్

మధ్యాహ్నం

12.00	ఏబీఎన్ న్యూస్
12.45	టీవీ 24 షాపీ
01.00	ఏబీఎన్ ఆంధ్రప్రదేశ్
01.30	సినిమా దిస్ వీక్
02.00	ఏబీఎన్ న్యూస్
02.20	ఇల్లాలి ముచ్చట్లు



02.50	జీఎంటీ టెలీషాప్
03.00	ఏబీఎన్ న్యూస్
03.30	అన్వేషణ

సాయంత్రం

04.00	ఏబీఎన్ న్యూస్
04.30	టెలీషాపీ ప్రకటన
05.00	ఏబీఎన్ న్యూస్
06.00	ఏబీఎన్ ఆంధ్రప్రదేశ్
06.30	గిన్నీస్ రికార్డ్స్

రాత్రి

07.00	ఏబీఎన్ న్యూస్
07.30	క్రిష్ణా నగర్ కథలు
08.00	ఏబీఎన్ న్యూస్
08.30	ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే

10.00	ఏబీఎన్ న్యూస్
10.30	లాఫింగ్ గ్యాస్
11.00	ఏబీఎన్ న్యూస్
11.30	డార్క్ సీక్రెట్స్

అర్ధరాత్రి

12.00	టెలీషాపీ ప్రకటన
01.00	ఏబీఎన్ న్యూస్
01.30	క్రిష్ణానగర్ కథలు
02.00	ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే
03.30	సినిమా దిస్ వీక్
04.00	ఏబీఎన్ న్యూస్
04.30	గిన్నీస్ రికార్డ్స్
05.00	ఏబీఎన్ న్యూస్

సిటీ సమాచార్

లిక్విడ్ హబ్ ఇండియా

వార్షికోత్సవాలు



వార్షికోత్సవంలో గజల్ కార్యక్రమం

(ఆన్‌లైన్ సిటీబ్యూరో): లిక్విడ్ హబ్ ఇండియా ఎనిమిదవ వార్షికోత్సవాలు నగరంలోని 'తారామతి బారాదరి'లో ఘనంగా జరిగాయి. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గణేష్ పరమేశ్వరన్ మాట్లాడుతూ లిక్విడ్ హబ్ ఇప్పటికే అనేక విజయాలు సొంతం చేసుకున్నదని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పలు ఆటల పోటీలు నిర్వహించారు. క్రికెట్, టేబుల్ టెన్నీస్, చెస్, క్యారమ్ బోర్డు, పాటల పోటీలు తదితర అంశాల్లో ఉద్యోగుల కుటుంబీకులు సైతం పాల్గొన్నారు. ఈ వేడుకల్లో హైదరాబాదీ సలీమ్ ఫేకు గజల్, సింగర్ కావ్యగణేష్ గజల్స్ అందరినీ ఆకర్షించాయి.

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

కంప్యూటర్ శిక్షణ 16 నుంచి

బాలానగర్, నవంబర్ 12(ఆన్‌లైన్): విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఎంఎస్ఎంఈడీ ఆధ్వర్యంలో 3 వారాల స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంఎస్ఎంఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వి.సుధీర్‌కుమార్ తెలిపారు. ఈ నెల 16 నుంచి నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో కంప్యూటర్, ఇంటర్‌నెట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో పాటు ట్రబుల్ షూటింగ్ తదితర కంప్యూటర్ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శిక్షణ పొందగోరు వారు 18 సంవత్సరాల వయస్సు నిండిన వారై ఉండాలని, కోర్సు ఫీజు రూ. 2 వేలు ఉంటుందన్నారు. వివరాలకు 040-23078131/32/33, 9966294645 నంబరుకు ఫోన్ చేసిగాని గాని లేదా బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న ఎంఎస్ఎంఈడీ కార్యాలయంలో గానీ స్వయంగా సంప్రదించవచ్చన్నారు.